


# మెదక్ మున్సిపల్ కార్మికుల మహాధర్నా

- వేతనాల కోతలను వెంటనే ఆపాలి
బకాయి జీతాలు చెల్లించాలి

2




సంగారెడ్డి మెదక్

బుధవారం 02 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:11


# సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణే పంతం..

- సెప్టెంబరు 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటించిన ఉద్యోగులు
- కలెక్టరేట్ ఎదుట జేఏసీ ధర్నా.. హామీ అమలు చేయాలని
- ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్

2 లో




## రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అక్రమ అరెస్టు పిరికిపంద చర్య: రాగి రాములు

- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు

మెదక్ (ప్రజాజ్యోతి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఓవరాక్షన్ చేయడం, అక్రమ అరెస్టులకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అడుగడుగునా అడ్డుకోవడం, ఎక్కడికి వెళ్లినా అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమన్నారు. రెండు రోజుల క్రితం అరెస్టు చేసినా మళ్లీ ఈరోజు హౌస్ అరెస్టు చేయడం ఏ రకమైన ప్రజాపాలన అని ప్రశ్నించారు.అంతేకాకుండా నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుల ఇంటిపై దాడి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని, దమ్ము ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలో బీజేపీని ఎదుర్కోవాలని సూచించారు.

వివరాలు 2లో



# సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ పునరుద్ధరణే పంతం..

మొదటిపేజీ తరువాయి

**మెదక్ (ప్రజాజ్యోతి)**

నూతన పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే ఉద్యోగుల జేఏసీ పంతమని మెదక్ జిల్లా ఉద్యోగుల ఐకాసా చైర్మన్ దొంత నరేందర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఉద్యోగుల ఐకాసా ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దొంత నరేందర్ మాట్లాడుతూ.. సెప్టెంబరు 1వ తేదీని ఇప్పటికే లి'పెన్షన్ విద్రోహ దినం'లిగా ప్రకటించామని తెలిపారు. 2004 సెప్టెంబరు 1 తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమితులైన ఉద్యోగులంతా నూతన పెన్షన్ విధానంతో అభద్రతా భావానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ కింద పనిచేసిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం, అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలు పెన్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నరాని అన్నారు.పెన్షన్ ఉద్యోగుల జన్మహక్కు అని, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు సీపీఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మార్మోగింది. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో యూనిస్‌కు అందజేశారు.ధర్నాలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగదీష్‌చంద్ర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్యాంసుందర్, సత్యనారాయణ, నాయకులు కొండల్‌రెడ్డి, రమేష్‌బాబు, నాగరాజుగౌడ్, గోలి కుమార్‌తో పాటు టీజీవో, ఎస్టీయూ, టీపీటీఎఫ్, యూటీఎఫ్, టీఆర్‌టీఎఫ్, టీటీయూ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు. టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షుడు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షుడు ఫజులుద్దీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు సతీష్, సలావుద్దీన్, నర్సాపూర్, తూప్రాన్ యూనిట్ల జేఏసీ చైర్మన్లు శేషాచారి, సంతోష్, ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, క్లాస్ ఫోర్త్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి రిజ్వాన్ అలీ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అక్రమ అరెస్టు పిరికిపంద చర్య: రాగి రాములు

మొదటిపేజీ తరువాయి

నాయకుల ఇళ్లపై దాడులు చేయడం చేతగాని, పిరికిపంద చర్య అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.బీజేపీ కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చునే పార్టీ కాదని రాగి రాములు హెచ్చరించారు. అయితే బీజేపీకి ఒక క్రమశిక్షణ, ఒక పద్ధతి, ఒక సిద్ధాంతం, ఒక నీతి ఉన్నాయని స్పష్టం చేశారు. కార్యకర్తలకు పార్టీ క్రమశిక్షణ నేర్పిందని, అందుకే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అరెస్టులు, దాడులు, రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుందన్నారు.ప్రభుత్వ శాఖల్లో అవినీతి, కమిషన్ల ఆరోపణలు వినిపిస్తున్నాయని, ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వం అవినీతి ఆరోపణలకు కేంద్రంగా మారిందని రాగి రాములు ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల సమస్యలు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలు వంటి కీలక అంశాలపై ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారువిద్యార్థులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.పోలీసులు కూడా ప్రభుత్వం చెప్పిన ప్రతి పనిని చేయకుండా చట్టం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని బీజేపీ తరఫున కోరుతున్నామని తెలిపారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు వెంటనే విడుదల చేయాలని, ఆయనను అక్రమంగా నిర్బంధించినందుకు ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాగి రాములు డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, అక్రమ అరెస్టులు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కక్ష సాధింపు రాజకీయాలను విడనాడి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని రాగి రాములు హితవు పలికారు.

# మెదక్ మున్సిపల్ కార్మికుల మహాధర్నా

మొదటిపేజీ తరువాయి

**మెదక్ (ప్రజాజ్యోతి)**



మెదక్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇతర విభాగాల మున్సిపల్ కార్మికుల వేతనాల్లో అధికారులు అనవసరంగా కోతలు విధిస్తున్నారని ఆరోపిస్తూ సీఐటీయూ (జ×ుఖ), మున్సిపల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు.కార్మికులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి, అధికారుల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.ప్రధాన డిమాండ్లు ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా విధిస్తున్న వేతన కోతలను నిలిపివేయాలి. గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి. ప్రతి నెలా 1వ తేదీనే పూర్తి వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, పట్టణ ప్రజల పరిశుభ్రత కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో కోతలు విధించడం అన్యాయమన్నారు. బయోమెట్రిక్ లేదా ఇతర కారణాలతో విధించిన కోతలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.వేతన కోతలను తిరిగి చెల్లించకపోతే భవిష్యత్తులో పారిశుధ్య పనులను నిలిపివేసి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ అధికారులకు అందజేశారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో కార్మికులు తాత్కాలికంగా ధర్నాను విరమించారు.

**మున్సిపల్ కార్మికుల డిమాండ్లు**

అకారణంగా విధిస్తున్న వేతన కోతలు నిలిపివేయాలి పెండింగ్‌లో ఉన్న జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలి ప్రతి నెల 1వ తేదీన పూర్తి జీతాలు ఇవ్వాలి రక్షణ పరికరాలు, హెల్త్ కార్డులు అందించాలి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి"న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదు!"వేతన కోతలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే పారిశుధ్య పనులు నిలిపివేసి నిరవధిక సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.

# మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

మెదక్ (ప్రజా జ్యోతి) ప్రజా జ్యోతి/

పెద్ద శంకరంపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి డిఎం సివిల్ సప్లై అధికారి జగదీష్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఎరువుల యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రైతులు ఇదివరకు కేవలం యూరియా మాత్రమే బుకింగ్ చేసుకునే అవకాశం ఉండేది. ప్రస్తుతం నూతన యాప్ ఫీఫీూ ద్వారా యూరియానే కాకుండా కాంప్లెక్స్ ,డి ఏ పి , పొటాష్ తదితర ఎరువులు యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో రైతులకు వీడియోస్ ద్వారా డెమో ద్వారా స్టెప్ బై





స్టెప్ చూపించడం జరిగింది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాల్సి ఉంటుంది అని మండల వ్యవసాయ అధికారి నాగమ్ కృష్ణ వివరించారు అలాగే రైతులకు ప్రతి గ్రామ గ్రామాన ఈ ఎరువుల ఆప్ పై సర్పంచి ఆధ్వర్యంలో తప్పనిసరిగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి గారు వివరించడం జరిగింది రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా తెలంగాణ ప్రభుత్వము అన్ని చర్యలు తీసుకుంటుంది అలాగే రైతులకు సకాలంలో కూడా ఎరువులు అంది వారికి దిగుబడులు కూడా అధికంగా రావాలి అని మండల ప్రత్యేక అధికారి వివరించడం జరిగింది అలాగే వ్యవసాయం విస్తరణ అధికారులు రైతులకు డెమో ద్వారా వీడియో వి సి ద్వారా రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది ఏమైనా సందేహాలు ఉన్నచో వ్యవసాయ అధికారులను సంప్రదించాలని చెప్పడం జరిగింది కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్ జగదీష్ మండల వ్యవసాయ అధికారి నాగమ కృష్ణ విస్తీర్ణ అధికారులు వినీత్ సమరీన్ ,మడిశెట్టిపల్లి పల్లి సర్పంచ్ కుమార్ మక్త లక్ష్మాపూర్ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ భుజరంపల్లి సర్పంచ్ జైపాల్ గౌడ్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో జన్మించిన కవలలు

### - తల్లి, ఇద్దరు శిశువులు క్షేమం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**



108 అంబులెన్స్‌లో కవల శిశువులకు జన్మనిచ్చిన తల్లి, ఇద్దరు శిశువులు క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ ఈఎంటీ గురప్ప తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కంగ్టి మండలం సిద్ధంగిర్గ గ్రామానికి చెందిన మరియమ్మ (28) పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో సిబ్బంది ఆమెను కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు అధికమయ్యాయి.దీంతో అంబులెన్స్‌లోనే మరియమ్మ ఒక మగ, ఒక ఆడ శిశువుకు జన్మనిచ్చింది. వెంటనే 108 సిబ్బంది అవసరమైన వైద్య సహాయం అందించి తల్లి, ఇద్దరు శిశువులను కంగ్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం తల్లి, కవల శిశువులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.మరియమ్మకు ఇప్పటికే ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా, కంగ్టి ప్రాంతంలో 108 అంబులెన్స్‌లో కవలలు జన్మించడం ఇదే తొలిసారి అని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఎల్లమ్మ తల్లి సేవలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

### - పొడ్చాన్‌పల్లిలో ఘనంగా పంచమ వార్షికోత్సవం

**మెదక్ (ప్రజాజ్యోతి)**

పాపన్నపేట మండలంలోని పొడ్చాన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుక మాత (ఎల్లమ్మ తల్లి) దేవాలయ పంచమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి.తిరుపతిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు







సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. పంచమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గౌడ సంఘం నాయకులను అభినందించారు.అనంతరం గౌడ సంఘం నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, శ్రీనాథ్‌రావు,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కసిరెడ్డి. మాణిక్యరెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీనివాస్, పవిత్రదుర్గయ్య, రఘు.ప్రభుగౌడ్, పాపయ్య, వినయ్ దేవయ్య, దేవరెడ్డి, గోపాల్, లింగం, దుర్గయ్య, యేసులు, కృష్ణ, నరేష్, ప్రశాంత్, నవీన్, శివ, వెంకట్, ముజ్జు, ఇమ్రాన్ గౌడ సంఘ నాయకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

బుధవారం 02 సెప్టెంబర్ 2026

# అల్లీపూర్ ఎస్ఆర్ హాస్పిటల్‌లో ప్రత్యేక వైద్య పరీక్షల ఆఫర్

## - రూ.1,100 విలువైన హెచ్‌బీఏ1సీ, టీఎస్‌హెచ్, క్రియేటినిన్ పరీక్షలు రూ.300కే. తొలి 30 మందికి మాత్రమే

**జహీరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని అల్లీపూర్‌లో ఎంఆర్ హెచ్ఎస్ పాఠశాల ఎదురుగా ఉన్న ఎస్ఆర్ హాస్పిటల్‌లో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రత్యేక వైద్య పరీక్షల ఆఫర్‌ను నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 3వ తేదీ గురువారం సాధారణంగా రూ.1,100 ఖర్చయ్యే హెచ్‌బీ ఏ1సీ, టీఎస్‌హెచ్, క్రియేటినిన్ పరీక్షలను కేవలం రూ.300కే అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ మొదటి 30 మంది సభ్యులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల మొదటి గురువారం ఉచిత వైద్య






సంప్రదింపులతో పాటు ఎఫ్‌బీఎస్, పీపీబీఎస్, ఆర్‌బీఎస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే వారు ఉదయం 7.30 నుంచి 8 గంటల మధ్య ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఆస్పత్రికి రావాలని సూచించారు. ముందస్తు బుకింగ్ కోసం 9177146472, 9148843108 నంబర్లలో సంప్రదించాలని కోరారు. అల్లీపూర్ లోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల ఎదురుగా ఉన్న ఎస్ఆర్ హాస్పిటల్‌ను నేరుగా సంప్రదించి కూడా వివరాలు తెలుసుకోవచ్చని ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు.

# తూప్రాన్‌లో వరుస దొంగతనాలు.. 24 గంటల్లో నిందితుడి అరెస్ట్

## - తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్

**తూప్రాన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 01:**

తూప్రాన్ పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని తూప్రాన్ పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేసినట్లు తూప్రాన్ సీఐ వెంకటరాజు గౌడ్ మీడియా సమావేశంలో తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం, సూర్యాపేట జిల్లాకు చెందిన మామిడి శ్రీకాంత్ (31) తూప్రాన్‌కు వచ్చి ఆగస్టు 29న రాత్రి ఓ ఇంటి తాళం పగులగొట్టి రెండు గ్యాస్ సిలిండర్లను దొంగతనం చేశాడు. అనంతరం మరో ఇంటి వద్ద పార్క్ చేసిన యాక్టివా స్కూటీని అపహరించాడు. అలాగే సూర్యాపేట హైవే కాలనీలో మరో వాహనాన్ని కూడా దొంగతనం చేసినట్లు విచారణలో వెల్లడైంది.

దొంగతనం చేసిన రెండు గ్యాస్ సిలిండర్లను యాక్టివా స్కూటీపై తరలిస్తుండగా సెప్టెంబర్ 1న కరీంగూడా బ్రిడ్జి వద్ద తూప్రాన్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి యాక్టివా స్కూటీ, రెండు గ్యాస్ సిలిండర్లు, మరో ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితుడు గతంలో కూడా పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు, అతనిపై నేర చరిత్ర ఉన్నట్లు వెల్లడైందని సీఐ వెంకటరాజు గౌడ్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐతోపాటు తూప్రాన్ ఎస్ఐ గంగరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వైద్యం వికటించి 20 రోజుల పసికందు మృతి

## - ఆర్ఎంపీ వద్ద చికిత్స అనంతరం పరిస్థితి విషమం

## - నిర్లక్ష్య వైద్యం వల్లే మృతి చెందిందని కుటుంబ సభ్యుల ఆరోపణ



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**

వైద్యం వికటించి 20 రోజుల పసికందు మృతి చెందిన విషాద ఘటన మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో చోటుచేసుకుంది. చిన్నారికి ఆర్ఎంపీ వద్ద చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. చిన్నారి తల్లి స్వరూప, అమ్మమ్మ పద్మిని బాయికుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాసోల్ గ్రామానికి చెందిన 20 రోజుల పసికందుకు సోమవారం మధ్యాహ్నం జ్వరం రావడంతో తడ్కల్ గ్రామంలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఆర్ఎంపీ వైద్యుడు రాములు చిన్నారికి చికిత్స అందించినట్లు తెలిపారు. అయితే జ్వరం తగ్గకపోగా చిన్నారి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దీంతో మెరుగైన వైద్యం కోసం చిన్నారిని నారాయణఖేడ్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వైద్యంలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు సంఘటనా స్థలానికి చేరుకుని సంబంధిత క్లినిక్‌ను పరిశీలించి సీజ్ చేసినట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి తగిన సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.





# పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి

## - ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఫౌండేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకుని

## బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 01:-**

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదువుతూ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్, ఇతర సదుపాయాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు.వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, పోలీస్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించి ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పోటీ పరీక్షకు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడుతున్నారని, అందువల్ల పోటీని చూసి నిరుత్సాహపడకుండా వంద శాతం శ్రమ, ఏకాగ్రత, పట్టుదలతో లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. పోటీ పరీక్షలకు అవసరమైన నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడంతో పాటు ప్రతిరోజూ నిర్ణీత సమయాన్ని కేటాయించి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని అన్నారు.మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో






చదివితే విజయం సాధించడం సాధ్యమే అని కలెక్టర్ విద్యార్థులకు ఉద్బోధించారు. జీవితంలో ప్రతి రంగంలోనూ సమస్యలు, సవాళ్లు ఉంటాయని, వాటిని అధిగమించే మన దృక్పథంపైనే వాటి ప్రభావం ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. సమస్యలను చూసి వెనుకడుగు వేయకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలను



సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరంగా కృషి చేయాలని, విజయం సాధించాలనే నమ్మకంతో ముందుకు సాగాలని అన్నారు.అనంతరం కలెక్టర్ బీసీ స్టడీ సర్కిల్‌లోని క్లాస్‌రూమ్‌లు, స్టడీ మెటీరియల్, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అధ్యయన వాతావరణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందేలా చూడాలని, అవసరమైన స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని, స్టడీ సర్కిల్‌లోని సదుపాయాలను మరింత మెరుగుపరచాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ శిక్షణ ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్షల విధానం, సిలబస్, ప్రాథమిక అంశాలు, సాధారణ అవగాహన తదితర అంశాల్లో అవసరమైన మార్గదర్శకత్వం లభించనుందని బిసి సంక్షేమ అధికారి జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు మహా ధర్నాలో పాల్గొన్న రాయికోడ్ శ్రేణులు

**రాయికోడ్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో ఇందిర పార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి రాయికోడ్ మండల నుండి పిఆర్టియు సభ్యులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.గౌరవ ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దు,పెండింగ్ డిఎ లు మరియు పెండింగ్ బిల్లులు మంజూరు మొదలగు సమస్యల సాధన కొరకు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి మండల పిఆర్ టియు అధ్యక్షులు యాదవులు ,అసోసియేట్ అధ్యక్షులు విజయకుమార్,కార్యదర్శి పండురంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ రావు ఆధ్వర్యంలో మండలంలోని ఉపాధ్యాయులు,శివకుమార్ ప్రతాప్ ,మల్లేశం,ధనరాజ్ ,బాలరాజు, వినోద్,శ్రీహరి ,అవినాష్, సురేష్,డేవిడ్ మచెందర్, సుందర్, అంజయ్య,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగుల నిరసన

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**



తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు పాత పెన్షన్ విధానం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ తెలంగాణ ఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఎం. మిస్కిన్, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య నాయకులు కాశినాథ్, అశోక్, జ్ఞానమంజరి, ఎస్టీయూటీఎస్ నాయకుడు జీవన్ రాథోడ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకుడు సాయిలు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకుడు ఈశ్వర్‌తో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు దత్తు, రాజు పవార్, రవీందర్, రుక్మారెడ్డి, బాలమణి, పద్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.



# ధ్రువీకరణ పత్రాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదు

## - బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాదల్‌గామ నగేష్

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**



ఓటరు జాబితాలో అనామలీస్ పేరుతో నోటీసులు అందుకున్న ప్రజలను కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని కోరుతూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాదల్‌గామ నగేష్ అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఓటరు జాబితాలో తప్పులు, వివరాల్లో వ్యత్యాసాల పేరుతో నోటీసులు అందుకున్న వారి నుంచి వివిధ ధ్రువీకరణ పత్రాలను అధికారులు స్వీకరిస్తున్నారని తెలిపారు.అయితే కొంతమంది బూత్ లెవల్ అధికారులు బీఎల్ఓలు సరైన అవగాహన లేకపోవడంతో బ్యాంక్ పాస్‌బుక్, ఇతర అందుబాటులో ఉన్న చెల్లుబాటు అయ్యే ధ్రువీకరణ పత్రాలను పరిగణనలోకి తీసుకోకుండా కుల, నివాస ధ్రువీకరణ పత్రాలనే తీసుకురావాలని సూచిస్తున్నారని ఆయన ఆరోపించారు. దీంతో ప్రజలు అవసరం లేని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధ్రువీకరణ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పేర్కొన్నారు.దీనివల్ల ప్రజలతో పాటు రెవెన్యూ సిబ్బందిపైనా అదనపు పనిభారం పడుతోందన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బీఎల్ఓలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, అందుబాటులో ఉన్న చెల్లుబాటు అయ్యే ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.బీఎల్ఓ స్థాయిలో పరిశీలన, ధ్రువీకరణతోనే సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరించాలని, అదనపు పత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయరాదని అన్నారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా అధికారులు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాత పెన్షన్ కోసం.. 'పోరు' బాట!

## - కల్హేర్ నుంచి హైదరాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు

**కల్హేర్.1.సెప్టెంబర్ ప్రజా జ్యోతి.**

కల్హేర్: సీపీఎస్ , పి.ఆర్.సీ , 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన మహాధర్నాకు కల్హేర్ మండల ఉపాధ్యాయులు తరలివెళ్లారు. పి. ఆర్. టీ. యు.ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మహాధర్నాలో పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు పి.ఆర్.సీ , 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గుండు గోవర్ధన్, వంశీకృష్ణ, జనార్ధన్‌రెడ్డి, రాములు, హన్మంతు, శ్రీనివాస్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని

## - సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో




పనిచేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. మంగళవారం నారాయణఖేడ్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని వివిధ అంశాలపై సమీక్షించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రహదారుల పరిస్థితి, తాగునీటి ఇబ్బందులు, విద్య, వైద్య సేవలు తదితర సమస్యలను సర్పంచులు, ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే చర్చించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి చేరేలా ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేయాలని అన్నారు.రైతుల సమస్యలు, రహదారులు, విద్యాసంస్థలు, వైద్య సేవలు, తాగునీరు వంటి ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట ఉపసర్పంచుల పోరం ఏర్పాటు

**మెదక్( ప్రజా జ్యోతి)**

పెద్ద శంకరంపేట్ గ్రామ పంచాయతీల ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం గ్రామాల అభివృద్ధి కోసం ఉప సర్పంచుల పోరాన్ని ఏర్పాటు చేశారు పోరం అధ్యక్షుడిగా జి. రాజు ఉపాధ్యక్షుడుగా డి. సంగమేశ్వర్ కార్యదర్శిగా జె లింగరాజు. ప్రధాన కార్యదర్శిగా సంగయ్య. కోశాధికారిగా నర్సింహులు ఎన్నికయ్యారు ఉపసర్పంచ్ ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.



# పౌర హక్కులపై ప్రజలకు అవగాహన సదస్సు

## - చట్టపరమైన హక్కులు వాటి పరిరక్షణ ఉపయోగాలు పై చర్చ .

**కల్హేర్, సెప్టెంబర్ 1: ప్రజా జ్యోతి**

కల్హేర్ మండలం దేవునిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, వాటి పరిరక్షణ, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఓటర్ల జాబితా, ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏ) పాత్ర, ఓటర్ల హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ రెడ్డి., పంచాయతీ కార్యదర్శి బన్సీలాల్, బీఎల్ఏలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# నల్ల బ్యాడ్జీలతో పంచాయతీ కార్యదర్శుల నిరసన

## - పెన్షన విద్రోహ దినోత్సవం సందర్భంగా ఆందోళన

**కల్హేర్, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్హేర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షురాలు రజిత, జిల్లా టీఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొని కార్యదర్శులతో కలిసి నినాదాలు చేశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొనడంతో కార్యాలయ ప్రాంగణంలో నిరసన వాతావరణం నెలకొంది. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# 12:30 కె లంచ్ బ్రేక్... సంగారెడ్డిలో వెల్నెస్ సెంటర్

## - ఉద్యోగుల తీరు! వైద్య శాఖ మంత్రి కి ఫిర్యాదు

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి ప్రభుత్వ వెల్నెస్ సెంటర్ బయట వేచి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు. మూసి ఉన్న ఓపి కౌంటర్ / వెల్నెస్ సెంటర్ దృశ్యాలు."రాష్ట్రంలో ఎక్కడా లేని వింత వైఖరి... నియమ నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ తమకు నచ్చినట్లు ప్రవర్తిస్తున్న సిబ్బంది! సంగారెడ్డిలోని ప్రభుత్వ వెల్నెస్ సెంటర్‌లో ఉద్యోగుల తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది."సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఆసుపత్రుల్లో మధ్యాహ్న భోజన విరామం ఒంటి గంట నుంచి రెండు గంటల వరకు లేదా రెండు నుంచి మూడు గంటల వరకు ఉంటుంది. కానీ సంగారెడ్డి వెల్నెస్ సెంటర్ సిబ్బంది మాత్రం 'ఒక కోయిల ముందే కూసింది' అన్నట్లుగా, మధ్యాహ్నం 12:30 గంటలకే లంచ్ బ్రేక్ అని సొంతంగా ప్రకటించుకుని బోర్డులు తిప్పేస్తున్నారు. మంగళవారం చికిత్స కోసం, ఓపి స్లిప్పుల కోసం వచ్చిన ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, జర్నలిస్టులకు 12:30 గంటలకే 'భోజన విరామం' అని చెప్పి ఓపి నిరాకరించి వెనక్కి పంపించివేశారు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో విసుగు చెందిన బాధితులు, ఈ అక్రమాలపై నేరుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రజలను, ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వెల్నెస్ సెంటర్ సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.






# కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం

## - నూతన అధ్యక్షుడు బుక్క శ్రీకాంత్

**పటాన్‌చెరు(ప్రజాజ్యోతి)**

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్82 యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని నూతనంగా ఎన్నికైన నాయకులు తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు డివిజన్ కార్యాలయంలో డివిజన్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా బుక్క శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా భానును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బుక్క శ్రీకాంత్ మాట్లాడుతూ.. కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం యూనియన్ తరపున నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యోగుల ఐక్యతతోనే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న కార్మికులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రఘు, శివ, కృష్ణ, శ్రీశైలం, మోహన్, వీరేష్, అనిల్, బాబుతోపాటు పలువురు విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.



# రామ్ లీలా మైదానంలో లక్షలాదిమందిగా సిపిఐ పార్టీ శ్రేణులు

- అన్ని రాష్ట్రాల నుంచి కదిలి వచ్చిన ఎర్రసైన్యం

- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యేకూనం లేని సాంబశివరావుతో సంగారెడ్డి జిల్లా నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి న్యూస్)**

సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ, మంగళ వారం న్యూఢిల్లీ లోని రామ్ లీలా మైదానంలో లక్షలాది మంది





ఎర్రసైన్యంతో నిండిపోయింది. మంగళ వారం బిజెపికి వ్యతిరేకంగా అనేక మంది ఉద్యమం చేపడుతున్నారు అని అయినా తెలియజేశారు. ఈ రోజు రామ్ లీలా మైదానం లో చూస్తుంటే ప్రజలు మొత్తం ఎర్రజెండా కావాలని కోరుకుంటున్నట్టు తెలుస్తుందని తెలియ జేశారు. దేశం మొత్తం బిజెపి సర్కార్ వచ్చిన తర్వాత అన్ని రంగాలలో ప్రజలను తొక్క వేయడం జరుగు తుంది. ప్రస్తుతం సరుకులు చూసుకుంటే ప్రజలకు అందరి ద్రాక్ష లాగా మారింది. ఈ మోడీ సర్కార్ మాటల సహకార తప్ప అతని సర్కార్ కాదు అని ఉద్యమ చేశారు. ఎర్రజెండ తోనే సాధ్యమైతుంద దేశమంతా జైలు బారో కార్యక్రమాలు నిర్వహించి బిజెపి సర్కార్కు బుద్ధి చెప్తామని చేశారు. ఇంటింటి సిపిఐ పార్టీ తీసుకెళ్తామని చేశారు. ఈ మీటింగ్ చూస్తుంటే ఎటు చూసినా ఎర్రసైన్యం కనపడుతుందని గుర్తు చేశారు. దేశం నాశనం వైపు తీసుకెళ్తున్న సర్కార్కు త్వరలో బుద్ధి చెబుతామని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న ఇంద్రాపార్క్‌లో నిర్వహించే రెడ్డి సంఘాల దీక్షను విజయవంతం చేయాలి

- జహీరాబాద్ పట్టణ కేంద్రంలో

## గోడపత్రిక ఆవిష్కరణ

**జహీరాబాద్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి న్యూస్)**

రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న హైదరాబాద్ లోని ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించనున్న రెడ్డి సంఘాల దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు అప్పంగారి రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని అతిథి ఫక్షన్ హల్ లో రెడ్డి సఘం ఆద్వర్యంలో గోడపత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అప్పంగారి రాంరెడ్డి మాట్లాడుతూ, రెడ్డి సంఘాల సమస్యలు, హక్కులు మరియు డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈదీక్ష కార్యక్రమానికి తెలంగాణ లోని రెడ్డి బంధువులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద జరిగే దీక్షకు జహీరాబాద్ ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రెడ్డి జేఏసీ రాష్ట్ర ఉపాద్యక్షులు రవీంధర్ రెడ్డి, కార్యదర్శి భూపాల్ రెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు విరారెడ్డి, ప్రదాన కార్యదర్శి క్రిష్ణరెడ్డి, నాయకులు మాదవరెడ్డి, కోత్త నారాయణరెడ్డి, మోహన్ రెడ్డి, ఎంపీ వేంకట్ రెడ్డి, జనర్ధన్ రెడ్డి, తదుతరులు పాల్గోన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

- విద్య వైద్య రంగాలను పట్టించుకోవాలి, కనీస సౌకర్యాలు

- అయిన మురికికాలువలో రోడ్లు వేయడంలో నిర్లక్ష్యం వహించడం సరైంది కాదు

- సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా ఆర్డీవోకు వినతి

- సిపిఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్

**జహీరాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి న్యూస్)**





ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో, కనీస సౌకర్యాలు అయిన రోడ్లు మురికి కాలువలు దోమల బెడద నుండి కాపాడటంలో, ప్రభుత్వ విద్యాసంస్థలు హాస్పిటల్ లో కనీస సౌకర్యా లు వసతులు స్టాఫ్ డాక్టర్లను నియమించడంలో, సమస్యలను పరిష్కరించ డంలో పూర్తిగ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని ఈ మధ్య కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యం లో నిర్వహించిన సర్వే సందర్భంగా వచ్చిన సమస్యలపై ఆర్డీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్ అన్నారు. ఆర్డిఒ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని కనీసం అటువైపు కూడా పట్టించు కోవడం లేదని అనేక మందికి ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని తగినంత మంది డాక్టర్లు లేరని అంబులెన్స్ సౌకర్యంలో కూడా అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయని అనేక గ్రామాలకు, పట్టణంలో కూడా రోడ్లు మురికికాలువల సమస్య తీవ్రంగా ఉందని ఈ సమస్యలను పరిష్కరించ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్, నాయకులు సలీముద్దీన్ బాలరాజ్ బక్కన్న సుకుమార్ శాంతమ్మ శ్రీకాంత్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ దరఖాస్తుల

## పత్రాలు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలి

**రాయికోడ్ సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి):**

బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను మీసేవ కేంద్రంలో పూర్తి చేసిన అనంతరం, సంబంధిత పత్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించాలని రాయికోడ్ ఎంపీడీవో కార్యాలయం సూచించింది. ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీతో పాటు ఆధార్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం,బ్యాంక్ పాస్‌బుక్ మొదటి పేజీ,పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు,రేషన్ కార్డు లేదా కుటుంబ వివరాల పత్రంతో పాటు అవసరమైన ఇతర సంబంధిత పత్రాలను దరఖాస్తుదారుల వారీగా క్రమబద్ధంగా సేకరించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తయిన తర్వాత అన్ని పత్రాలను ఒకేసారి ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు సమాచారం అందించినట్లు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

# ఆందోల్ నియోజకవర్గం లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ పై బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ)తో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని తన నివాసంలో అవగాహన నీ సమావేశం

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బి ఎల్ ఎ లు పూర్తి సహకారం అందించాలి.
- ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియ లో బాగంగా నోటీసులు అందుకున్న ఓటరులు అవసరమైన ధ్రువపత్రాలను బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బి ఎల్ ఓ) లకు అందించటం లో బిఎల్ఎ లు సహకారం అందించాలి .
- ఆందోల్ నియోజకవర్గంలో 100 శాతం ఎస్ ఐ ఆర్ లో ఓటర్ల నమోదు లక్ష్యంగా బి ఎల్ ఏ లు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపు.
- ఆందోల్ నియోజకవర్గం లో ఎస్ ఐ ఆర్ విజయవంతం కావటానికి కష్టపడి పనిచేస్తున్న బి ఎల్ ఏ లకు మంత్రి ప్రశంసలు.

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి)**

:రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం లోని ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) పై సంగారెడ్డి లోని తన నివాసంలో బిఎల్ఎ లతో జరిగిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, పుల్కల్ , చౌటకూర్, రేగోడ్, రాయికోడ్ , వట్పల్లి, అల్లదుర్గ్, మండలాల బి ఎల్ ఏ లు , వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ రెండవ దశ పై బి ఎల్ ఏ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన ను మంత్రి దామోదర్ రాజనర్సింహ కల్పించారు. బి ఎల్ ఓ లకు ఎస్ ఐ ఆర్ విజయవంతం చేయడంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. డిజిటైలైజ్ కానీ ఓటర్ల కు వచ్చిన నోటీసులు లకు అవసరమైన ధృవ పత్రాలను బి ఎల్ ఓ లకు అందించేందుకు ఓటర్ల కు బిఎల్ఎలు పూర్తి సహకారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో







ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో దీూా లు ఎంతో కష్టపడి విజయవంతం చేస్తున్నారన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ బూతుల వారిగా డిజిటలైజ్ కాని, నోటీసులు అందుకున్న ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి ఓటర్ నమోదుకు అవసరమైన ధ్రువపత్రాలను బి ఎల్ ఓ లకు అందించటం లో ఓటర్ లకు పూర్తి సహకారం అందించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండేలా బి ఎల్ ఏ లు సహకారం అందించాలన్నారు. అందుకు, బి ఎల్ ఏ లు కృషి చేయాలన్నారు. నోటీస్ వచ్చిన ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను బి ఎల్ ఓ లకు అందించి డిజిటలైజ్ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆందోల్ నియోజకవర్గం లో 100 శాతం డిజిటలైజ్ చేయడం పై బూత్ లెవెల్ ఏజెంట్లు కృషి చేయాలన్నారు. ఓటర్ల ఎన్యూమరేషన్ ఫార్మ్ ను బూతు లెవెల్ అధికారుల లకు సకాలంలో అందించాలన్నారు. ూ×= ప్రక్రియ విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న బిఎల్ఎ లను మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సంగమేశ్వర్, జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, ూవీజ చైర్మన్ లు జగన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లు ఆందోల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, దుర్గారెడ్డి, దిగంబర్ రావు, నిమ్మ రమేష్, విశ్వాస్, డాకూర్ వెంకటేష్, కౌన్సిలర్స్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మర్రి అరుణ, ఇతర ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

---

# మహారెడ్డి నారాయణ్‌రెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కల్హేర్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**

కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మహారెడ్డి నారాయణ్‌రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహారెడ్డి నారాయణ్‌రెడ్డి చేసిన సేవలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్మరించుకున్నారు. గ్రామ ప్రజలకు, పార్టీకి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మహారెడ్డి మహిపాల్‌రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ పండరీరెడ్డి, సంతోష్‌రెడ్డి, సర్పంచ్ సాయిలుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం పడకేసింది..

## - పంచాయతీ బిల్లులు మాత్రం పరుగులు!

### - పనులు చేయకుండానే బిల్లులా? ఎంబీలు రికార్డు ఎలా చేశారు?

### - పంచాయతీ ఖాతా నుంచి డబ్బులు విత్‌డ్రా..

### - క్షేత్రస్థాయిలో మాత్రం చెత్తకుప్పలు!

### - అధికారుల నిర్లక్ష్యంతో పంచాయతీకి పంగనామమా?

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు గ్రామ వీధుల్లో చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతుంటే.. మరోవైపు పంచాయతీ ఖాతాల నుంచి పారిశుద్ధ్య పనుల పేరుతో నిధులు విత్‌డ్రా చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరగకపోతే బిల్లులు ఎలా చేస్తున్నారు? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. పనులు పూర్తయినట్లు చూపిస్తూ బిల్లులు మంజూరు చేస్తున్నారా? అసలు క్షేత్రస్థాయిలో పనులు జరిగాయా? జరిగితే వాటి ఆధారాలు ఏమిటి? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




**పనులు చేయకుండానే ఎంబీలు ఎలా?**

పారిశుద్ధ్య పనులు పూర్తయినట్లు చూపించి ఎం.బి.లు (మెజర్‌మెంట్ బుక్స్) రికార్డు చేశారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎంబీల్లో పనులు నమోదు చేసే ముందు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారా? పనుల నాణ్యత, పరిమాణాన్ని అధికారులు స్వయంగా ధృవీకరించారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.గ్రామాల్లో వాస్తవ పరిస్థితులు ఒకలా.. పంచాయతీ రికార్డుల్లో పనులు పూర్తయినట్లు నమోదై ఉంటే.. రికార్డులు, క్షేత్రస్థాయి వాస్తవాల మధ్య వ్యత్యాసం ఎందుకు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**డబ్బులు విత్‌డ్రా.. పారిశుద్ధ్యం ఎక్కడ?**

పంచాయతీ ఖాతాలో నుంచి పారిశుద్ధ్య నిర్వహణ కోసం నిధులు ఖర్చు చేస్తున్నట్లయితే.. గ్రామాల్లో మాత్రం పరిశుభ్రత ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెత్త తొలగింపు, మురుగు కాలువల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి పనులు క్రమం తప్పకుండా జరగాల్సి ఉన్నప్పటికీ పలు ప్రాంతాల్లో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.పంచాయతీ నిధులు ఖర్చయినట్లు లెక్కలు.. క్షేత్రస్థాయిలో కనిపించని పారిశుద్ధ్య పనులు ఉంటే ఆ నిధుల వినియోగంపై సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు**

పంచాయతీ నిధులు ప్రజల సొమ్ము. ఆ నిధులు ఏ పనికి ఖర్చు చేశారు? పనులు వాస్తవంగా జరిగాయా? బిల్లులు నిబంధనల ప్రకారమే మంజూరయ్యాయా? ఎంబీలు ఎవరు నమోదు చేశారు? పనులను ఎవరు పరిశీలించారు? వంటి అంశాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పనులు సక్రమంగా జరగకపోయినా బిల్లులు మంజూరైతే.. దానికి బాధ్యత ఎవరిది? క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాల్సిన అధికారులు తమ బాధ్యతను నిర్వర్తించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఉన్నతాధికారులు విచారణ చేస్తారా?**

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన ఎంబీలు, బిల్లులు, వర్క్ ఆర్డర్లు, పంచాయతీ ఖాతా నుంచి జరిగిన విత్‌డ్రాల వివరాలు, క్షేత్రస్థాయి పనులను సమగ్రంగా పరిశీలిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని గ్రామస్థులు అంటున్నారు.పారిశుద్ధ్యం చేయకుండానే బిల్లులు చేసినట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజాధనానికి నష్టం జరిగితే సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీ చేయాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల వారీగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

**చెత్త తొలగించకుండానే బిల్లులు ఎలా? పనులు చేయకుండానే ఎంబీలు ఎలా?**

ప్రజాధనం విత్‌డ్రా అయితే పారిశుద్ధ్యం ఎక్కడ? ఇది అధికారుల పర్యవేక్షణ లోపమా.. లేక పంచాయతీ నిధులకు పంగనామం పెట్టే వ్యవహారమా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

# గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## - అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశం

**కల్హేర్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**

గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశించారు. కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి, రైతాంగ సంక్షేమం, రహదారుల మరమ్మతులు, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా బోర్లు, మిషన్ భగీరథ ద్వారా నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.గ్రామాల్లోని సమస్యలను సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు








అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారంతా సమన్వయంతో, సఖ్యతతో పనిచేసినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం కల్హేర్ మండల కేంద్రానికి చెందిన పలువురు లబ్ధిదారులకు నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

---

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన

## - మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 1, ప్రజాజ్యోతి:**

కంగ్టి మండలం తుర్కవాడగాం గ్రామానికి చెందిన సంజీవరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నారాయణఖేడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.సంజీవరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన, మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు. ప్రమాదం జరిగిన తీరును, ప్రస్తుతం అందుతున్న చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంబదాస్, అంజిరెడ్డి, వినోద్, సురేష్, ఇర్ఫాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

